01ATP29F_01ATP29F.qxd 29-07-2024 PM 10:45 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 30 జూలై 2024 పేజీలు : 04


# వైద్య రంగానికి పెద్ద పీట

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విప్లవాత్మక మార్పులు
- రోగులకు చిరునవ్వుతో వైద్యసేవలు అందించాలి
- రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్



డాక్టర్లతో మాట్లాడుతున్న మంత్రి



పేషంట్లతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

**అనంతపురం, జులై 29 ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖల మంత్రి సత్యకుమార్‌యాదవ్ పరిశీలించి డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బందితో సమీక్ష సామవేశం నిర్వహించారు. సోమవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి మంత్రి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అనేక మంది రోగులతో మాట్లాడడం జరిగిందని, అనేక ఇబ్బందులు లోటుపాట్లు వాస్తవమని, పరిమితంతో కూడిన మౌలిక సదుపాయాలు, పడకల సంఖ్య మెడికల్ స్టాఫ్, పారామెడికల్, ఫార్మసీ సిబ్బంది కొరత ఉన్న అనంతపురం జిజెహెచ్ వారు నాణ్యమైన సేవలు అందిస్తున్నారన్నారు. దశాబ్దాలుగా ఈ ఆసుపత్రి ఉన్నప్పటికీ 560 బెడ్లు మాత్రమే ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, ప్రతిరోజు ఓపి 2వేలు నుంచి 3వేల వరకు రావడం ఇన్ పేషంట్లు కనీసం 1500 ఉండడం దీని కారణంగా ఫంక్షనల్ బెడ్స్ 1100 చేసి సేవలందించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ సరైన సిబ్బంది లేకపోవడం బెడ్లు లేకపోవడం, మౌలిక సదుపాయాల కల్పన లేకపోవడం అయినప్పటికీ నాణ్యమైన సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. అదే పరిస్థితుల్లో వస్తున్న పేషంట్లకు ఇబ్బందులు కలగడం వాస్తవమే 2019లో మెటర్నిటీ చైల్డ్ హెల్త్ బ్లాక్ మంజూరు కాబడింది. దీని కోసం 300 కోట్లు మంజూరు కావడం జరిగింది కానీ ఈ నాటికి పునాదులు కూడా వేయలేని పరిస్థితిలో గత ప్రభుత్వం పేదల ఆరోగ్యం గురించి మాత్రం చిత్తశుద్ధితో పని చేసిందో గమనించాలన్నారు. ప్రస్తుత ఆసుపత్రిలో పై స్థాయి నుంచి కిందిస్థాయి వరకు రోగులకు నవ్వుతూ పలకరించి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో ఎంసిహెచ్, సర్జికల్ బ్లాక్‌లను 2020లో మంజూరు చేయడం జరిగింది. వీటి పనులు మొదలుపెట్టి నాలుగు సంవత్సరాలు దాటినా ఇవి బేస్‌మెంట్ దశలోనే ఉన్నాయి. ఇవి పూర్తి అయి ఉంటే 1500 బెడ్లు పూర్తి అందుబాటులో ఉండేవి. దీని వల్ల రోగులకు ఇబ్బంది కలగకుండా ఉండేవి గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ఈ రోజు ఆసుపత్రిలో పలు వార్డులను పరిశీలిస్తున్న సమయంలో తల్లి పిల్లలకు సంబంధించి ట్యూషన్ ఫుడ్, బొమ్మలు అందిస్తుండటం చాలా ఆనందాన్ని కలిగించిందని ఒక మంచి పని జరిగినప్పుడు అభినందించాల్సిందే. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి విషయంలో నాకుండే అపోహాలని ఈ రోజుతో తొలగిపోయాయని తెలిపారు. ఇంకా చాలా విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని, సిబ్బందిని నేను రోగులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా చిరునవ్వుతో వాళ్ల ఇబ్బందులను తెలుసుకొని వారికి కావాల్సిన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య సిబ్బందిపై ప్రజల్లో ఉండే గౌరవాన్ని పెంపొందించే విధంగా చూడాలన్నారు. ఈ ఆసుపత్రిలో మిల్క్ బ్యాంక్,పార్కింగ్, అటెండెన్స్ వస్తే నిల్చోవడానికి, మెడికల్ కాలేజీ ప్లే గ్రౌండ్ లేవని ఇలాంటి పరిస్థితుల్లో నిర్వహణ బాగుందని తెలిపారు. ఒక పాత్రికేయ మిత్రుడు సూపర్ స్పెషాలిటీ సేవలు ఏ రకంగా అందిస్తున్నారు, అనంతపురం ఆసుపత్రిలో అని అడగగా కరీంనగర్, జగిత్యాల నుంచి వచ్చిన పేషెంట్ 10 లక్షలు ఖరీదు చేసే న్యూరో సర్జన్ ఈ ఆసుపత్రిలో చేయడం జరిగిందని, పేషంటు సంతోషం వ్యక్తం చేయడం వీడియో తీసుకొని వచ్చామని పాత్రికేయ మిత్రుడు వీడియో చూపటం చాలా సంతోషం కలిగించిందని, ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులను నాకు సంతోషం కలిగించిందని తెలిపారు. ఇప్పుడు వైద్యానికి కేంద్ర, రాష్ట్ర ఎన్డీయే కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోందన్నారు. ఆయుష్మాన్ భారత్ పేరుతో అతిపెద్ద ఇన్సురెన్స్ స్కీంను పేరుతో 55 కోట్ల మంది ఉచిత వైద్యం అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమానికి మీ సాయాన్ని అందించి మీరు కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ సమీక్షలో చర్చించి సరిదిద్దటానికి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి సమీక్ష కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులను పూర్తి చేయకుండానే సిబ్బందిని నియామకం చేపట్టి అనేక అవకతవకలకు పాల్పడినట్లు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పలు సమస్యలు ఉన్నాయని, తమకు ఒకసారి పర్యటించాలని విజ్ఞప్తి చేయగా దీనిలో భాగంగా మంత్రి ఈ పర్యటనకు రావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలోని శిశు సంజీవిని ప్రత్యేక నవజాత చికిత్స కేంద్రం, ఆర్థో వార్డు, స్టోర్ అండ్ రికార్డ్స్ రూమ్ పరిశీలించి ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, మందులు ఎలా అందుతున్నాయని రోగులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరాఉవ, డిఎంహెచ్ఓ ఈబి.దేవి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యారావు, ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడి డా.రవికుమార్, పలువురు డాక్టర్లు,నర్సులు, పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

- గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తాగునీటి వ్యవస్థ కుప్పకూలిపోయింది
- స్కీమ్‌ల నిర్వహణ, కార్మికుల జీతాలకు రూ.150 కోట్ల బకాయిలున్నాయి
- ఉరవకొండ పట్టణంతోపాటు పల్లెల్లో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్ సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్ల పరిశీలన
- స్కీమ్ నిర్వహణలో లోపాలు ఏర్పడటంపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆరా





నింబగల్లులో సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, మీడియాతో మాట్లాడుతున్న మంత్రి

**ఉరవకొండ, జూలై 29 ప్రభాతవార్త**

ఉరవకొండ తాగునీటి సమస్యను శాశ్వితంగా పరిష్కరించడానికి అవసరమైన పక్కా ప్రణాళికతో ముందుకెళతామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అదనంగా నీటిని ఎక్కడి నుండి ఏరకంగా తీసుకురావాలని, ఎక్కడెక్కడ ఓహెచ్ఎస్ఆర్‌లు అవసరమో పరిశీలిస్తున్నామన్నారు. సోమవారం మంత్రి ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్లు, నీటి పంపింగ్, సరఫరా వ్యవస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషా, ఉరవకొండ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈఈ ఫమిదా, స్కీమ్ సబ్ కాంట్రాక్టర్ మహానందరెడ్డి లతో స్కీమ్ నిర్వహణలో లోపాలపై ఆరా తీశారు. మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ ఉరవకొండలో తాగునీటి సమస్య ఎంత తీవ్రంగా ఉందో ఎన్నికల సమయం నుండి చూస్తున్నామని నెల రోజులకు ఒకసారి కూడా కుళాయిలకు నీటి సరఫరా జరుగని పరిస్థితుల్లో తాత్కాలిక ఉపశమనం కోసం ట్యాంకర్లతో నీటి సరఫరా చేపట్టామన్నారు. క్షేత్రస్థాయిలో నేడు సదీర్ఘ పర్యటన చేసిన తరువాత గత ప్రభుత్వంలో ఐదేళ్ళలో తాగునీటి వ్యవస్థ పూర్తీ నిర్లక్ష్యానికిగురై కుప్పకూలిపోయిందని స్పష్టమౌతోందన్నారు. ఉరవకొండలో తాను 1994లో తొలిసారి ఎమ్మెల్యే అయినప్పటి నుండి ప్రజల నుండి డిపాజిట్ల రూపంలో సేకరించిన మెత్తాలు దాదాపు 5 కోట్ల రూపాయలు పెట్టగా దాన్ని గత ప్రభుత్వం పూర్తీగా వాడుకుందని నేడు ఆ నిధులను తిరిగి తెచ్చుకునే పరిస్థితులు కూడా లేవని అందుకు సాఫ్ట్‌వేర్లలో ఎక్కడా మార్గంలేదని అధికారులు చెబుతున్నారన్నారు. ప్రజల సొమ్మును ప్రభుత్వం వాడుకుంటే తిరిగి ఇచ్చే దానికి కూడా అవకాశంలేని పరిస్థితులను గత ప్రభుత్వం కల్పించిందని వాపోయారు. తాగునీటి సమస్య పరిష్కారానికి భిన్న ఆలోచనలు చేస్తున్నామని ఈ సమస్య ఒక్క రోజుతో పరిష్కారం అయ్యేది కాదన్నారు. షార్ట్ టెర్మ్, మీడియం టెర్మ్, లాంగ్ టర్మ్ ప్రణాళికలతో తక్షణం ఏం చేయాలి ఉపశమనం ఎలా కల్పించాలని ముందుకెళుతున్నామన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి వ్యవస్థతోనే అదనపు మోటార్లు పెట్టుకొని నీటిని సరఫరాను మెరుగుపర్చడం, రాబోయే 6 నెలలు, ఏడాది కాలంలో ఎలాంటి ప్రాజెక్టులు చేపట్టి నీటి సరఫరా మెరుగుపర్చాలని, శాశ్విత పరిష్కారానికి ఏం చేయాలన్న విషయమై ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి



ఫిల్టర్ బెడ్లలోకి నీటి పంపింగ్‌ను పరిశీలిస్తున్న మంత్రి

పంపింగ్ మోదలైంది కాబట్టి వారం రోజుల్లో సరఫరా మెరుగు పడుతుందన్నారు. జిల్లాలో తాగునీటి స్కీమ్‌ల నిర్వహణకు ఒక్కపైసా కూడా లేదని పైప్‌లైన్ల నిర్వాహకులు, కార్మికుల జీతాలు తదితరాలు 150 కోట్ల బకాయిలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారన్నారు. ఉరవకొండ సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికులకు 9 నెలలుగా జీతాలు ఇవ్వలేదని వారు ఏవిధంగా పనిచేస్తారని ప్రశ్నించారు. స్కీమ్‌లో ఫిల్టర్ బెడ్లకు తాత్కాలిక చిన్న చిన్న మరమ్మతులు చేశారని రాబోయే రోజుల్లో రాపిడ్ స్యాండ్ ఫిల్టర్స్ పెట్టాలంటే 5 నుంచి 7 కోట్ల రూపాయలు అవసరమవుతుందని షార్ట్ టర్మ్‌లో సత్వర ఉపశమనం కోసం మైక్రో ఫిల్టర్ టెక్నాలజీను వినియోగించాలని చూస్తున్నామని ఇదివరకే ఆ టెక్నాలజీ విడపనకల్లు మండలం గడేకల్లులో వినియోగించామని అధికారులు చెబుతున్నారన్నారు. పల్లెలు, పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటామన్న మంత్రి తాను ప్రజల కోసం తొలి కూలిలా పనిచేస్తానని పయ్యావుల కేశవ్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ హరినాథ్, ఎంపీడీఓ సుబ్బరాజు, ఈఓఆర్‌డీ చంద్రమౌళి, వ్యవసాయాధికారి శుభకర్, పీఆర్ జేఈ మణిభూషణ్, టీడీపీ నాయకులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, సీతారాములు, యర్రగుంట్ల వెంకటేష్, ప్యారం కేశవానంద, వి.సుంకరతమ్మ, పి.రాజేష్, పాల గోవిందు, చల్లా భగవాన్, పి.నిరంజగన్‌గౌడ్, చేజాల ప్రభాకర్, వేల్పుల వాసుదేవుడు కొంకా సిద్దప్ప, శివకుమార్, నూతన్‌కుమార్, సన్నా తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడిని హత్య చేసిన ముగ్గురికి జీవిత ఖైదు

- ఈ మ ఏరకు అనంతపురం మహిళా కోర్టు తీర్పు వెలువరింపు - 2015లో జరిగిన ఈ హత్య కేసులో నింధితులకు జీవతఖైదు..
- ఇందుకు కృషిచేసిన దర్యాప్తు అధికారి, అడిషనల్ పిపి కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం, జులై 29 ప్రభాతవార్త బ్యూరో**

ఆ నలుగురు స్నేహితులు, చిన్నచిన్న దొంగతనాలు చేయడం వీరికి రివాజు, వీరిలో పోలీసులకు ఒకరు చిక్కారు. మిగతా ముగ్గురు గురించి పోలీసులకు చెప్పడంతో స్నేహితుడని చూడకుండా నమ్మించి కర్కశంగా మిగతా ముగ్గురు హతమార్చారు.

కళ్యాణదుర్గం యుపిఎస్ పోలీస్‌స్టేసన్‌పరిధిలో జరిగిన ఈ హత్య కేసులో అనంతపురంకు చెందిన మారుతి, హనుమంతు, స్వర్ణరాజులకు జీవత ఖైదు విధిస్తూ అనంతపురం మహిళా కోర్టు జడ్జి శోభారాణి సోమవారం తీర్పు వెలువరించారు. వివరాలు.. జీవత ఖైదు పడిన ఈ ముగ్గురు, అనంతపురంకు చెందిన భీమేష్ మంచి స్నేహితులు, వీరంతా కలిసి చిన్నచిన్న దొంగతనాలు చేసేవారు. ఈక్రమంలో భీమేస్ పోలీసులకు చిక్కాడు,మిగతాముగ్గురు దొంగతనాలలో పాలు పంచుకున్నట్లు పోలీసులకు తెలియజేశారు. ఈ విషయంలో కోపం పెంచుకున్న ముగ్గురూ బీమేష్‌ను 2015 ఫిబ్రవరి నెలలో కళ్యాణదుర్గం పట్టణ శివార్లలోని ధర్మవరం రోడ్డు సమీపంలో ఉన్న ఓ మామిడి తోటలోకి తీసుకెళ్లి ముగ్గురూ కలిసి తలపై రాయితో మోది శవం గుర్తు పట్టని విధంగా చంపేశారు. అప్పటి ఎస్సై జయనాయక్ హత్య కేసు నమోదు చేశారు. అప్పటి సిఐ మన్సుర్దీన్ దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన అనంతపురం మహిళా కోర్టు జడ్జి ముగ్గురికి జీవితఖైదు విధించారు. చెరో రూ.5వేలు జరిమానా విధించారు.

ఈ కేసులో అడిషనల్ పిపి సృజన ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. డిసిఆర్‌బి సిఐ సుబ్రహ్మణ్యం, పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఏఎస్సై శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ సౌరెడ్డి,కానిస్టేబుల్ కృష్ణమోహన్‌లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి, నింధితులకు శిక్ష పడేందుకు తమవంతు కృషి చేశారు. వీరందరిని జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ అభినందించారు.

## పోలీస్‌స్టేషన్లకు బాధలతో వచ్చే ప్రజలకు భరోసా కలిగేలా విధులుండాలి

- జిల్లా ఎస్పీ కెవి.మురళీ కృష్ణ



పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ

**అనంతపురం, జులై 29 ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం టూటౌన్,ట్రాఫిక్, రూరల్ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పోలీస్‌స్టేషన్లలోని లాకప్ గదులు, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, జిడి, రికార్డుల నిర్వహణ, పోలీస్‌స్టేసన్ పరిసరాలను పరిశీలించారు. పోలీసుస్టేషన్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. యూఐ కేసులలో పురోగతి సాధించాలన్నారు. పిటి కేసులలో నింధితులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. ఏ కేసులలోనైనాపురోగతి సాధించడం కీలకమన్నారు. కేసుల దర్యాప్తుకూడా ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో టూటౌన్ సిఐ క్రాంతికుమార్, రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన డిఐజి శామోషిబాబి పాయ



హెలీ ప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న డిఐజి శామోషి బాబి పాయ

**మడకశిర టౌన్, జులై 29 ప్రభాతవార్త**

ఆగస్టు 1వ తేది ముక్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మడకశిర మండల పరిధజలో గుండుమల గ్రామంలో హెలీప్యాడ్‌స్థలాన్ని ప్రజా వేదిక స్థలాన్ని ఏర్పాట్లను పరిశీలించిన (డిఐజి)షామోషి బాబిపాయ, పుట్టపర్తి కలెక్టర్ చేతన్, సబ్‌కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా ఎస్పీ రత్న, డిఎస్పీ బాజీజాన్ సైదా, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ క్యాక్రమంలో అన్ని శాఖల అధికారులు గుండుమల మాజీ సర్పంచు చంద్రప్ప, గ్రామ ప్రజలు నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలకు సత్వర పరిష్కారం చూపండి

- జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 29, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజలు ఎంతో వ్యయప్రాయాసాలకోర్చి తమ సమస్యలు పరిష్కారమౌతాయన్న నమ్మకంతో పబ్లిక్ గ్రీవెన్స్‌కు విచ్చేస్తుంటారని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కార్యాలయం నందు ప్రజా సమస్యలు పరిష్కార వేదికను నిర్వహించారు. ఇందులో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజలతో 221 అర్జీలను స్వీకరించారు. అనంతరం సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అర్జీదారుడు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిం చాలన్నారు. రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజా సమస్యల పరిష్కారవేదికలో అందే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని సంయుక్త కలెక్టర్ సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం క్రింద దినసరి కూలీలకు పనులుకల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డ్వామా పిడి విజయ్‌కుమార్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్‌కుమార్, డిఎంఅండ్‌హెచ్ఓ డా.మంజువాణి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యూం, సివిల్ సప్లై అధికారి వంశీకృష్ణారెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ అంజయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను బలోపేతం చేయాలి



**అనంతపురం కలెక్టరేట్, జూలై 29 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 394 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. వచ్చిన సమస్యలను పద్ధతిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారిగా వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఏ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను ఆ స్థాయిలోనే పరిష్కరించాలని జిల్లా కేంద్రం వరకు అర్జీదారులు రావాల్సిన అవసరం లేకుండా అధికారులు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. ఇంతకుముందు వారంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమానికి వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎస్ఒపి ప్రకారం ఎంపిడిఒలకు దరఖాస్తు చేసుకుంటే అక్కడే అర్జీలకు పరిష్కారం అందించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో అధికారులు పనులు పక్కాగా చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలు తగ్గేలా చూడాలన్నారు. సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. 24, 28 గంటల గడువులో ముగిసే అర్జీలను ఎలాంటి పెండింగ్ వుంచకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి శిరీష, డిపిఇ ప్రభాకర్ రావు, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, సిపిఓ అశోక్‌కుమార్, ఎస్‌డిసి కరుణకుమారి, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, డిటిడబ్ల్యుఒ రామాంజినేయులు, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్కెటింగ్ ఏడి చౌదరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రాజెక్ట్ అనంతను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

- మాజీ ఎమ్మెల్యే సుధాకర్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్

**మడకశిర టౌన్, జులై 29 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా మడకశిర ప్రాంతానికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి హాజరవుతున్న నారా చంద్రబాబుకు కాంగ్రెస్ పార్టీ తరఫున స్వాగతిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అనా న్నరు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బహుముఖ అభివృద్ధితోపాటు ప్రజా ప్రయోజనం చేకూర్చి, శాశ్వత కరువు నివారణ రూపుమాపే ప్రాజెక్టు అనంతను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఈ ప్రాంత వాసుల జీవన స్థితిగతులను రూపుమాపాలన్నారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వాల సారాధ్యంతో కుదరేముఖ్ స్టీల్‌ప్లాంట్ కర్మాగారం ఏర్పాటుతో ఉమ్మడి కరువు జిల్లాలో వేలాది మందికి జీవన ఉపాధితోపాటు విభజన చట్టంలో పొందుపర్చిన విధంగా కడప స్టీల్ ప్లాంట్‌కు ముడి సరుకును అందివ్వవచ్చని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో వివిధ దశల్లో ఉంటున్న అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా త్వరితగతిన పనులను పూర్తి చేసి అన్ని చెరువులకు నీరందించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. వీటితోపాటు మడకశిర నియోజకవర్గంలో నిత్యం ప్రజల నాలుకల్లో నానుతున్న సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. ప్రధానంగా పరిశ్రమల ఏర్పాటు నిమిత్తం గత ప్రభుత్వ హయాంలో సేకరించిన 1,600 ఎకరాల్లో పరిశ్రమలో నెలకొల్పే చూడడంతోపాటు వలస బాట పట్టిన వలస కార్మికులకు స్థానికంగానేఉపాధి అవకాశాలు కల్పించానలి తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద తాగునీటి పథకంగా పేరొందిన శ్రీరామిరెడ్డి పథకం ద్వారా నివాసాల అన్నింటికీ నాళాల ద్వారా తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే వవిధంగా అర్థాంతరంగా ఆగిపోయిన రాయదుర్గం-తుమకూరు రైల్వే లైన్‌పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటూ ఈ ప్రాంత ప్రజల దశాబ్ద కాల చిరకాల వాంచకు సాకారం అందించాలన్నారు. ఆగిపోయిన మరి ముఖ్యంగా ఓబిసి జాబితాలో కుంచిటిగ వక్కలిగ, లింగాయత్, సాదర కులాలను చేర్చి వీరి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల కన్వీనర్లు మంజునాథ్‌బాబు, పట్టణ అధ్యక్షురాలు నాగమ్మ, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజనం, స్వీట్లు పంపిణీ

- స్వీట్లను పంపిణ చేసిన జడ్పిటిసి ఉమేష్



భోజనం వడ్డిస్తున్న జడ్పిటిసి ఉమేష్

**అగళి, జులై 29 ప్రభాతవార్త**

శిక్ష సప్త కార్యక్రమంలో భాగంగా సోమవారం జడ్పిటిసి ఉమేష్, ఆచార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగళి కెజిబివి పాఠశాలతోపాటు కసాపురం రామనపల్లి పాఠశాలలో విద్యార్థులకు భోజనంతోపాటు స్వీట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు మంచి భోజనంతోపాటు పుస్తకాలు, బట్టలను అందజేస్తోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పిటిసి ఉమేష్‌తోపాటు శ్రీనివాస్ ఆచార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేకంగా స్వీట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప, రవికుమార్, మంజునాథ్, షొకతలి, నాగేంద్రప్ప, ఉమేష్, హరీష్, రాజన్న, ప్రకాష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారం

**అమరాపురం, జూలై 29 ప్రభాతవార్త**



బోరు వేయిస్తున్న దృశ్యం

అమరాపురం మండలం హేమావతి గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా వున్నందున స్థానిక టిడిపి నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు బోరు వేయించి ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కరించారు. వైసిపి ప్రభుత్వం పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. ఎన్నికల ప్రచార సమయంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి దృష్టికి గ్రామ ప్రజలు సమస్యను తీసుకరావడంతో ఎన్నికల తరువాత తాగునీటి అవసరాల కోసం బోరు వేయించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు బోరు వేయించి తాగునీటి సమస్య పరిష్కరించడం పట్ల హేమావతి సిద్ధేశ్వరస్వామి ఆశీర్వాదం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామికి వుండాలని ప్రజలు ఆకాంక్షించారు. వారికి హేమావతి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## పాఠశాలలో శుభ్ దిన్ భోజన్ కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు స్థానిక మహిళలు

**మడకశిర టౌన్, జులై 29 ప్రభాతవార్త**

పట్టణంలోని నాగన్న కుంట ప్రాథమిక పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబుల ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శుభ్‌దిన్ బోజన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు స్థానిక తేదేపా మహిళలు, నాయకులు, ప్రత్యేకమైన భోజనం చేయించి విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులకు వడ్డించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సౌజన్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచు మృతి

**అమరాపురం, జూలై 29 ప్రభాతవార్త**

మండలంలోని కాచికుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచు, మాజీ విఆర్ఓ శ్రీనివాస్‌గౌడ్ (85) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. బెంగుళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుమారుడు జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు, వివిధ పార్టీల నాయకులు తరలివచ్చి శ్రీనివాస్‌గౌడ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వేలం పాటల్లో పంచాయితీకి రూ.14 లక్షల ఆదాయం



వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

**సోమందేపల్లి, జులై 29 ప్రభాతవార్త**

పంచాయితీ కార్యాలయంలో జరిగిన వేలంపాటలో రూ.14 లక్షలు ఆదాయం పంచాయితీకి లభించినట్లు పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు తెలిపారు. అందులో భాగంగా వారపు సంతకు వేలంపాటు నిర్వహించగా రూ.13 లక్షల ఐదు వేల రూపాయలకు నల్లగొండ రాయని పల్లికి చెందిన టిడిపి నాయకుడు హరి పాడి దక్కించుకున్నాడు. అయితే సంతకాల పరిస్థితి ఎనిమిది నెలలు మాత్రమే. అదే విధంగా డైలీ మార్కెట్, దినసరి సంతను వేలంపాటలో క్రిష్టప్ప 50,500కు దక్కించుకోవడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో పోలీసుల పహారా నడుమ ఘర్షణకు చోటు లేకుండా వేలం పాట నిర్వహించిన వైనంపై ప్రజల నుంచి సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. వేలం పాట సజావుగా నిర్వహించడానికి కారకులైన టిడిపి మండల కన్వీనర్ సిద్ది లింగప్ప, సోమందేపల్లి టౌన్ అధ్యక్షులు రమేష్‌నాయుడు, చాకర్లపల్లి కురుబ శ్రీరాములు, మాజీ ఎంపిటిసి కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన దేవరాజ్

**లేపాక్షి, జూలై 29 ప్రభాతవార్త**

లేపాక్షి మండలం తిలక్‌నగర్‌లో నివాసం వుంటున్న దేవరాజు (25) అనే వ్యక్తి ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ విషయంపై స్థానికులు లేపాక్షి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ గోపి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు దేవరాజును గత నాలుగు నెలల క్రితం భార్య వదిలి పుట్టింటికి వెళ్లింది. అది జీర్ణించుకోలేక ఇంటిలో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం అన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## దాతల సహకారంతో శుభదిన్ భోజన్ కార్యక్రమం



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఉపాధ్యాయులు

**కొత్తచెరువు జులై 29 ప్రభాతవార్త**

శిక్షా సప్తాహ్ వారోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో శుభదిన్ భోజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి జయచంద్ర తెలిపారు.కొత్తచెరువు మండలంలో కొడపగానిపల్లి పోతలకుంట,కొత్తచెరువు గాంధీనగర్ మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు దాతల సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులుతో కలసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో గాంధీనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ డిఈఓ ఆఫీస్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు దాతలు పాల్గొన్నారు.

## సకాలంలో ఫిర్యాదులు పరిష్కరించండి

**పుట్టపర్తి, జులై 29, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కారవేదికలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న దృశ్యం

ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజలు విచ్చేస్తుంటారని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని శ్రీసత్య సాయి జిల్లా ఎస్పి వి.రత్న సంబంధిత అధి కారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి ఆదేశాల మేరకు పుట్టపర్తి డిఎస్పి వాసుదేవ్, దిశ డిఎస్పి శ్రీనివాస రావులు 38 అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను సంబంధిత పోలీస్ అధికారులకు బదలాయించారు. ముఖ్యంగా కుటుంబ కలహాలు, భార్యభర్తల గొడవలు, ఆస్తితగాదాలు, సైబర్‌నేరాలు వంటి సమస్యలపై ఫిర్యాదులు అందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి

**కనగానపల్లి, జులై 29 ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం ప్రభుత్వ ంచేపట్టిన శుభదిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వండిన భోజనాన్ని తహశీల్దార్ రమాదేవి, ఎంఈఓ-1, 2 అరుణమ్మ, శ్రీదేవిలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యతగా భోజనం ఉండాలని నాణ్యత లోపిస్తే విద్యార్థినులు తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ఎస్ఓ నరసమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం వృథా పై చర్యలు తీసుకోండి

**గుడిబండ, జులై 29 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని పిసిగిరి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని రో జుల క్రితం విద్యార్థులకు అందించే పౌష్టికాహారం కోడిగుడ్లు, చిక్కిలను ఉపాధ్యాయులు వృథా చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిసిగిరి గ్రామస్తులు డీఈఓకు వినతిపత్రాన్ని పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గత కొన్ని నెలల క్రితం విద్యార్థులకు అందించే పౌష్టికాహారం కోడిగుడ్లు, చిక్కిలను సకాలంలో విద్యార్థులకు అందజేయలేక చెడిపోయాయని చెబుతూ వాటిని మట్టిలో పూడ్చేసారని అందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుని ఇక ముందు ఇలాంటివి జరగకుండా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని పోస్ట్ ద్వారా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

## హ్యూమిక్ ఆసిడ్ తాత్కాలిక నిలిపివేత

**అనంతపురం రూరల్, జులై 29 ప్రభాతవార్త**

ఎస్.ఆర్.ఎం.టి.కి ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీకి వచ్చిన 2.4 లక్షల రూపాయల విలువ గల 1000 లీటర్ల హ్యూమిక్ ఆసిడ్‌ని తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందని ఎడిఏ రవి, ఏవో శశికళ తెలిపారు. సోమవారం ట్రాన్స్ పోర్టులో వచ్చి ఆసిడ్‌ను తనిఖీ చేసి నిలుపుదల చేసియనట్లు వారు తెలిపారు.

## రాష్ట్రస్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీలకు రామాపురం విద్యార్థులు




పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

**బత్తలపల్లి, జులై 29 ప్రభాతవార్త**

అంతర్ జిల్లాల సబ్ జూనియర్స్, జూనియర్స్ బాల్ బాడ్మింటన్ పోటీలకు రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మినారాయణలు తెలిపారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆదివారం అనంతపురం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన బాల్ బాడ్మింటన్ సెలక్షన్‌లలో బాలికల సబ్ జూనియర్ విభాగంలో చరిత, జూనియర్స్ బాటికల విభాగంలో చందన, బాలుర విభాగంలో ఇబ్రహీంలు ఎంపికయ్యారన్నారు. వీరు సెప్టెంబర్ నెలలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి సుధాకర్ నాయక్, స్థానిక నాయకులు చౌదరి, దివాకర్‌నాయుడు, ఉపాధ్యయయులు, గ్రామస్థులు అభినందించారు.

## మీరు అందించిన సహకారం మరువలేనిది



బదిలీపై వెళుతున్న తహశీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**బత్తలపల్లి, జులై 29 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో కార్యాలయ సిబ్బంది తనకు అందించిన సహకారం మరువలేనిదని బదిలీపై వెళుతోన్న తహశీల్దార్ శివశంకర్ నాయక్ అన్నారు. సార్వత్రిక ఎన్నకలలో భాగంగా కర్నూలు జిల్లా నుండి తహశీల్దార్‌గా బత్తలపల్లి మండలానికి శివశంకర్ నాయక్ విచ్చేశారు. ఎన్నికలు పూర్తయ్యి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తహశీల్దార్‌ల బదిలీలు జరిగాయి. ఈ క్రమంలోనే తహశీల్దర్ శివశంకర్‌నాయక్‌ను సొంత జిల్లా కర్నూలుకు బదిలీ చేశారు. దీంతో సోమవారం కార్యాలయ సిబ్బంది ఆయనను పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విదులలో భాగంగా ఇక్కడిఇ రావడం ఆనందంగా వుందన్నారు. ఇక్కడి కార్యాలయ పిబ్బంది తనకు ఎన్నికల సమయంలో ఇచ్చిన సహకారం మరువలేనిదన్నారు. ఎక్కడికి వెళ్లినా వీరిని మరచిపోలేనన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే డిప్యూటి తహశీల్దార్ సునీత, సిఎస్‌డిటి శారద, సీపియర్ అసిస్టెంట్ విజిత, జూనియర్ అసిస్టెంట్ రామాంజినమ్మ, హరిక్రిష్ణ, కంప్యూటర్ ఆపరేటర్ చక్రపాణి, విఆర్‌ఓలు, విఆర్‌ఏలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలు

**బత్తలపల్లి, జులై 29 ప్రభాతవార్త**



గాయపడిన ఓబుళనాయుడు, కరుణాకరనాయుడు

మండలంలోని యర్రాయిపల్లి బస్టాప్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన చల్లా ఓబుళనాయుడు, ఆయన కుమారుడు కరుణాకరనాయుడులు ద్విచక్రవాహనంలో అనంతపురం వైపు వెళుతున్నారు. ద్విచక్రవాహం యర్రాయిపల్లి వద్దకు చేరకోగానే యూటర్న్ తీసుకోవడంలో బత్తలపల్లి నుండి వెనుక వస్తున్న కారు ఢీకొనింది. ఈ ప్రమాదంలో బైకులో వెళుతున్న ఇరువురు గాయపడ్డారు. వీరిని స్థానికులు అనంతపురంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచామందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ధర్మవరంలో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి




వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ధర్మవరం, జులై 29 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలో లేబర్ ఆఫీసును ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రీవెన్స్ డే సందర్భంగా ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డికి సిఐటియు మండల కమిటీ నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గతంలో ధర్మవరంలో లేబర్ ఆఫీస్ ఉండేదని, జిల్లా ఏర్పాటు అయిన తర్వాత కొత్తచెరువుకు తరలించడం జరిగిందన్నారు. దీంతో కార్మికులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధర్మవరంలోనే లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేసి అందరికీ అనుకూలంగా ఉంటుందని తెలిపారు. పట్టణంలో అసంఘటిత కార్మికులు 20వేల మంది ఉన్నారని, వీరిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని తెలిపారు. లేని ఎడల కార్మికులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జెవి.రమణ, సీనియర్ నాయకుడు ఎస్‌హెచ్ బాషా, మండల కన్వీనర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఏపి ఐసెట్‌లో విద్యార్థుల ప్రతిభ

**ధర్మవరం రూరల్, జులై 29 ప్రభాతవార్త**

ఏపి ఐసెట్ విభాగంలో శ్రీనివాస డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ముసలిరెడ్డి మాట్లాడుతూ మా కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తూ మంచి ర్యాంకులు సాధించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ముసలి రెడ్డితోపాటు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



విద్యార్థితో కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు

## రోడ్డు విస్తరణ సమస్యపై మంత్రి దృష్టికి



మంత్రిని కలిసిన దృశ్యం

**తాడిమర్రి, జులై 29 ప్రభాతవార్త**

తాడిమర్రి మెయిన్ బజారులో గృహ యజమానుల అనుమతి లేకుండా గత పది నెలల క్రితం దౌర్జన్యంగా పరిహారం ఇవ్వకుండా ఇళ్లు తొలగించారని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలుగుదేశం నాయకులు వీరబొమ్మ మల్లికార్జున మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యను మంత్రికి వివరించారు. తమకు నష్ట పరిహారం ఇవ్వాలని, అలాగే దౌర్జన్యంగా తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఆయన వెంట ఇళ్లు కోల్పోయిన బాధితులు పాల్గొన్నారు.

## వాహనాల అద్దెలను చెల్లించండి మహాప్రభో

- ఆర్డీఓ కార్యాలయం ఎదుట యజమానుల ఆందోళన



ఎమ్మార్వోకి విన్నవిస్తున్న వాహన యజమానులు.

**పుట్టపర్తి రూరల్ జులై 29 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల సమయంలో పుట్టపర్తి మండల తహసిల్ధార్ కార్యలయ అధికారులు వాహనాలను ఉపయోగించుకొని అద్దెలు చెల్లించకుండా వేధిస్తున్నారంటూ వాహన యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో దాదాపు 26 వాహనాలను 12 రోజులపాటు ఉపమోగించుకున్న అధికారులు ఎన్నికలు ముగిసిదాదాపు 2 నెలలు అవుతున్న అద్దెలు చెల్లించకుండా నేడు రేపు అంటూ తమను కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని పలువురు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు.ఒక్క వాహనానికి 24 వేల రూపాయల చొప్పున 26 వాహనాలకు 6లక్షల8వేల రూపాలయలు అధికారులు చెల్లించాల్సి ఉండగా అధికారులు ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ కాలం వెళ్లతీస్తున్నారన్నారు.ఎన్నికలు ముగిసిన వెటనే వాహనాలకు అద్దె చెల్లిస్తామని పేర్కొ్న్న అధికారులు అద్దెలు చెల్లించకుండా తమను ఇబ్బంది పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తహసిల్థార్ వద్దకు వెళితే ఆర్డీఓ వద్దకు వెళ్లాలని,ఆర్డీఓ దగ్గరకు వెళితే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలని తమకు సూచిస్తున్నారని ఈ విషయం పై గతంలో కలెక్టర్ అరుణ్‌బాబుకు ఫిర్యాదు చేస్తే తహసిల్ధార్ వద్దకు వెళితే బిల్లులు చెల్లిస్తారని చెప్పారని బిల్లులు మంజురు కాకుండానే కలెక్టర్ బదిలీ అయివెళ్లిపోయారన్నారు.ఈ సందర్భంగా వాహన యజమానులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమీషన్ నుంచి నిధులు మంజురు అయినప్పటికీ వాటిని అధికారులు తమకు విడుదల చేయలేదని ఎన్నికలు ముగిసి 2 నెలలు అవుతున్న బిల్లులు చెల్లించకపోవడంతో తాము వాహనాలకు కంతులు ఎలా చెల్లించాలని యజమానులు ప్రశ్నించారు.మరో రెండు రోజులలోపు అద్దెలు చెల్లించకపోతే ఆందోళనకు దిగాల్సి వస్తుందని వాహన యజమానులు పేర్కొన్నారు.ఉదయం వాహన యజమానులు ఆందోళన చేస్తున్నప్పటికి అధికారులు స్పందించక పోవడంతో కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న విఆర్వో మనోహర్ ఆగస్టు 3వ తేదీలోపు బిల్లులు చెల్లిస్తామని భరోసా ఇవ్వడంతో ఆందోనను విరమించారు.

## అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయండి



హౌసింగ్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం టౌన్, జులై 29 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావేదిక వద్ద హౌసింగ్, ఐదు మండలాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. తాజా ప్రభుత్వం పేదల ఇంటి కళ నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో ఒక ఇంటికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కాబట్టి అర్హులైన వారందరిని దగ్గరుండి గుర్తించి పేదల సొంత ఇంటి కళ నెరవేర్చేందుకు ఇళ్లలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజా సమస్యలపై తక్షణ పరిష్కారం



వినతిపత్రాలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం టౌన్, జులై 29 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం ప్రజా వేదిక కార్యాలయంలో శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. తక్షణమే పరిష్కారం దిశగా అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కారం చూపాల్సిందిగా ఆదేశించారు.

## ప్రత్యామ్నాయ విత్తనాలు ఉచితంగా ఇవ్వాలి

**కనగానపల్లి, జులై 29 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాయలంలో సోమవారం సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బల్లెం మహాదేవ్ ఆధ్వర్యంలో తహశీల్దారు రమాదేవికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా నాయకలు బెల్లం మహాదేవ్ మాట్లాడుతూ.. రైతులు కొంత మంది వేరుశనగ పంటను సాగు చేశారని కొంతమంది వర్షాలు రాక పంట సాగు చేయలేకపోతున్నారు. దీనికి ప్రత్యామ్నాయం పంట వేయాలని చూస్తున్నారని అందుకు ప్రభుత్వం చిరుధాన్యాలైన పెసర, అలసంద, ఉలవ, సజ్జ, జొన్న, కొర్ర అనేక రకములైనటువంటి విత్తనములను ప్రభుత్వం తక్షణమే ఉచితంగా అందించాలని అదే విధంగాఎరువులు, పురుగుల మందులు కూడా 90 శాతం సబ్సిడితో రైతులకి అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బలరాజు, సహాయ కార్యదర్శి బాల గొండ మల్లికార్జున, రైతు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల మానవతావాద కవి సినారె

అనంతపురం, జులై 29 ప్రభాతవార్త బ్యూరో

సుప్రసిద్ధ కవి, రచయిత, విమర్శకుడు, రాజ్యసభ సభ్యులు, కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత, జ్ఞాన పీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి.తెలుగు సాహిత్యానికి వెలుగులు నింపిన మహనీయుడు, సినిమా సాహిత్య ప్రపంచంలోను సృజన సాహిత్య ప్రపంచంలోను గొప్పగా రాణించిన అరుదైన వ్యక్తి డాక్టర్ సి.నారాయణరెడ్డి అని వక్తలు కొనియాడారు. మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్‌లో డాక్టర్ సి.నారాయణరెడ్డి 93వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సి.నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, సాహిత్యాన్ని గురించి కొనియాడారు. గతాన్ని గౌరవిస్తూ, వర్తమానాన్ని ప్రేమించే కవి సినారె, ఆశావాద దృక్పథం,చైతన్యం, అభ్యుదయ సినారె సాహిత్యం నిండా కనిపిస్తాయని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల, నాగేంద్ర ప్రసంగించారు. సినారె రాసిన అనేక రచనలు ప్రపంచపదులు, విశ్వంభర, తెలుగు గజల్స, తెలుగు సాహిత్య చరిత్రలో నిలిచిపోతాయని మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్.నాగలింగయ్య కొనియాడారు. అమ్మ ఒకవైపు.. దేవతలు ఒకవైపు నేను తూగేది అమ్మ వైపే అని చెప్పినా, మట్టిని,మనిషిని, ఆకాశాన్ని గురించి చెప్పినా అది సినారెకె చెల్లుతుంది. గొప్ప భావుకత అభ్యు దయ దృక్పథం ప్రగతిశీల దృక్పథం చైతన్య వంతమైన సాహిత్యా న్ని తెలుగు సాహిత్యానికి అందించిన డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి జీవిత వ్యక్తిత్వం సాహిత్య వ్యక్తి త్వం ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్య దర్శి హెచ్.నాగలింగయ్య, శ్రీకృ ష్ణదేవ రాయ విశ్వవిద్యాల యం తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టె ంట్ డాక్టర్ నానీల నాగేంద్ర పూజారి ఈరన్న, అనంత సాహి తీ ప్రస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి, తెలుగు వెలుగు సాహిత్య సంస్థ అధ్యక్షులు టివి.రెడ్డి, డాక్టర్ ఉమర్ అలీషా సాహితీ సమితి అధ్యక్షులు షేక్ రియాజుద్దీన్ అహ్మద్, నిమ్మల వర ప్రసాద్, విశాలాంధ్ర బుక్ హౌస్ సిబ్బంది పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్, సిఎస్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

### - పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి - సిపిఐ జిల్లా కార్యాలయంలో మాజీ రాష్ట్ర నాయకులు రామకృష్ణ చేతుల మీదుగా జాత పోస్టర్ విడుదల

అనంతపురం న్యూటౌన్, జులై 29 ప్రభాతవార్త

.ప్రభుత్వ హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ఆగస్టు ఒకటో తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా జీపు జయప్రదం చేయాలని పోస్టర్ మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు రామకృష్ణ చేతులు మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా హాస్టళ్ల సమస్యలు పరిష్కరించానలి తెలిపారు. గత ఆరు నెలల నుంచి హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కార్యక్ర మంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, మాజీ యువజన రాష్ట్ర నాయకులు జాఫర్ ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు నారాయణస్వామి, సంజీవప్ప, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు వెంకట్‌నాయక్, వంశీ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్, ఉమా మహేష్, నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

## నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు కేటాయించండి

శింగనమల, జులై 29 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను కేటాయించాలని గతంలో నియోజకవర్గ కేంద్రంలో ఉన్న అనేక ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ ప్రాంతాలకు తరలి వెళ్లాయని టిడిపినేతలు తెలిపారు. సోమవారం మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్, డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో నియోజకవర్గ కేంద్రంలో ఉన్న హార్టికల్చర్ ఆఫీస్, రోడ్లు భవనాల శాఖ కార్యాలయం, సెబ్, ఎక్సైజ్ కార్యాలయం, ఇతర ప్రాంతాలకు తరలించారని అధికారులు స్పందించి ఇప్పటికైనా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకరించాలని గతంలో హార్టికల్చర్ ఆఫీస్ నియోజకవర్గకేంద్రంలో ఉన్నందున రైతులకు అనేక ఉపయోగాలు కలిగేవని, నేడు రైతులు చీనీ, మామిడి, సపోట, జామ, నేరేడు వంటి ఉద్యాన పంటలు సాగు చేస్తే వారు సంప్రదించడానికి అధికారులు అందుబాటులో ఉండరని దయచేసి అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తక్షణ మే నియోజకవర్గ కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.వెంకట నారాయణ, ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

## సోత్రియం భూములకు అక్రమంగా పట్టాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి

### డిఆర్‌ఓను కోరిన బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు కొనకోండ్ల రాజేష్.

అనంతపురం రూరల్,జులై29ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కామారుపల్లి పంచాయితీ గొల్లపల్లి గ్రామంలో గల సోత్రిము భూములను వైసిపి ప్రభుత్వంలో కొంత మంది అక్రమంగా పట్టాలు పొందడడం జరిగిందని ఆ భూములపై వెంటనే విచారణ చేయాలని డిఆర్‌ఓ రామకృష్ణరెడ్డికి బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు,ఉరవకొండ నియోజకవర్గ కన్వీనర్ కొనకోండ్ల రాజేష్ పిర్యాధులు చేశారు.ఈ సందర్భంగా కోనకోండ్ల రాజేష్ మాట్లాడుతూ అనంత రూరల్ మండలం కామారుపల్లి పంచాయితీ గొల్లపల్లి గ్రామంలో గల సోత్రిము భూములు సర్వే నెంబర్ 28 బై1లో 5ఎకరాల 17సెంట్లు, 28బై2లో 5ఎకరాల 1సెంట్ల,28బై3లో 5 ఎకరాల 15 సెంట్లు భూమిని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే పిఏలుగా చలామణీ అయిన సిపి వీరన్న,కెవి.రమణ,మంజులాదేవిలు దాదాపుగా 15 ఎకరాల 50 సెంట్ల సోత్రిం భూములను అప్పటి ప్రభుత్వం ఏటువంటీ భూ పంపిణీ చేయక పోయిన జులై 07 తేది, 22 సంవత్సరంలో అక్రమించుకుని వాటీకి దొంగగా పట్టా పాసు బుక్కులు పొందడం జరిగిందని ఈ సోత్రిం భూములను భూపం పిణీ చేయకుండా అప్పటీ రెవిన్యూ అధికారులు ఏ విధంగా పట్టా పాసు పుస్తకాలు ఇచ్చారో వీటిపైన వెంటనే విచారణ చేసి అక్రమంగా పట్టా పాసు బుక్కులు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓకు పిర్యాదు చేయడంతో ఆయన వెంటనే వీటిపై విచారణ చేయా లని ఆర్‌డిఓకు పంపుతామని తెలియజేయడం జరిగిందని కోన కోండ్ల రాజేష్ తెలియజేశారు.



డిఆర్‌ఓకు ఫిర్యాదు చేస్తున్న కొనకోండ్ల రాజేష్.

## ప్రజా సేవలో పోలీసులు శబాష్

### - ఎస్పీకి అభినందనలు సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జులై 29 ప్రభాతవార్త

.ప్రజా సేవలో అనంత పోలీసులు శభాష్ అనిపించుకున్నారని మూడే గంటల్లో అద్భుతమైన చిన్నారి ఆచూకీ కనుగొనడం గొప్ప విషయమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కెవి.మురళీకృష్ణని పోలీసుల పనితీరు ప్రశంసించ తగ్గ ఉన్నదని దుశ్శాలువ, పుష్పగు చ్చం అందజేసి సాకే హరి అభినందించారు. సాకే హరి మాట్లాడుతూ.. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రసవం కోసం చేరిన అమృత, అనిల్‌కుమార్ దంపతులకు జన్మించిన ఐదు రోజుల చిన్నారిని అపహరించిన కేసును త్వరగా ఛేదించి చిన్నారి తల్లిద ండ్రులకు అప్పగించడం చాలా గొప్ప విషం అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు కేశవనాయక్, రామమో హన్, ఈశ్వరయ్య, నారాయ ణస్వామి, రామకృష్ణ, ఓబులేసు, రవి పాల్గొన్నారు.



ఎస్పీని సన్మానిస్తున్న సాకే హరి తదితరులు

## వైఎస్.విజయమ్మను కలిసిన జేసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం,

జులై 29 ప్రభాతవార్త బ్యూరో

మాజీ సీఎం వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి తల్లి విజయమ్మను హైద రాబా ద్‌లోని ఆమె నివా సంలో టిడిపి సీనియర్ నేత జేసి ప్రభాకర్‌రెడ్డి కలిశారు. ఆమె యోగ క్షేమాలను జేసి అడిగి తెలుసుకున్నారు. ఇద్దరి మధ్య అరగంట పాటు సమావేశం కొన సాగింది. అయితే రాజకీయాలు ఏం లేవని, మర్యాద పూర్వకంగా కలి శారని జేసి వర్గం చెబుతోంది. కా గా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తన కూ తురు, ఏపిసిసి చీఫ్ షర్మిలకు విజయమ్మ మద్దతుగా నిలిచిన సంగతి తెలిసిందే.



వైఎస్ విజయమ్మతో మాట్లాడుతున్న జేసి ప్రభాకర్‌రెడ్డి

## ఆర్ట్స్ కళాశాలలోని రసాయన శాస్త్ర విద్యార్థులు కేంద్రీయ వర్సిటీల్లో పీజీ సీట్లు పొందారు

అనంతపురం న్యూటౌన్, జులై 29 ప్రభాతవార్త

జాతీయస్థాయిలో నిర్వహిం చిన పిజిసి ఈటి-2024లో రసా యన శాస్త్ర విద్యార్థులు సీట్లు సాధించారు. గుజరాత్ సెంట్రల్ యూనివర్సిటీలో స్వర్ణలత, మహాత్మాగాంధీ సెం ట్రల్ యూనివర్సిటీలో యశ్వ ంత్ అనే విద్యార్థులు రసాయన శాస్త్రంలో పిజిసీట్లు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి, రసాయన శాస్త్ర అధ్యాపకులు కిరణ్, రామకృష్ణ, బృంద, విజయలక్ష్మి, నరసింహారెడ్డి సిబ్బంది అభినందించారు.



న్యూటౌన్03 : విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### - శింగనమల ఎస్ఐ చంద్రశేఖర్

శింగనమల,

జులై 29 ప్రభాతవార్త

మండల పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శింగన మల ఎస్ఐ చంద్రశే ఖర్ హెచ్చరిం చారు. మండల పరిధిలోని జులా కాలువ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి నట్లు ఎస్ఐ తెలిపారు.



సీజ్ చేసిన ఇసుక టిప్పర్లు

## రాష్ట్ర ఆరోగ్య మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న అపుస్మా నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 29 ప్రభాతవార్త

శివ కృప కార్యాలయం (కోర్టు రోడ్డు)లో వివిధ క్షేత్రాల సమావేశంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అపుస్ జిల్లా శాఖ నేతలు పాల్గొని మంత్రికి విద్యా, ఉపాధ్యాయ సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిఓ నెంబర్ 117 రద్దుచేయాలి, 3, 4, 5 తరగతులు విలీనం ఉపసంహరించుకోవాలి, పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అపుస్ జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## కాలం చెల్లిన చిక్కిలపై స్పందించిన జిల్లా కలెక్టర్

ఏఎస్‌డబ్ల్యూఓలకు షోకాజ్ నోటీసులు జారీ

అనంతపురం న్యూటౌన్, జులై 29 ప్రభాతవార్త

జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్‌లో ఏఎస్‌డబ్ల్యూఓల కార్యాలయాల్లో కాలం చెల్లిన చిక్కిఈలు నిల్వ ఉండడంపై ఈ నెల 27వ తేది వార్త దినపత్రికలో ఎస్సీ హాస్టల్స్‌లో కాలం చెల్లిన చిక్కీలు.. అన్న శీర్షికతో కథనం ప్రచురితం అయ్యింది. ఈ కథనానికి జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ స్పందించారు. అదేరోజు జిల్లాలోని ఐదు డివిజన్ల ఏఎస్‌డబ్ల్యూఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎస్సీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిడి కూడా ఆ ఐదు డివిజన్ల ఏఎస్‌డబ్ల్యూఓలు దామోదర్ రెడ్డి, రామ్మోహన్, రాధికలకు సోమవారం షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. వివరణ ఇవ్వడానికి ఐదు రోజులు గడువు ఇచ్చారు. వారు ఇచ్చే వివరణను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని డిడి తెలిపారు.

## రెండు రోజులు మాత్రమే ఫింఛన్లు పంపిణీ చేస్తాం

అనంతపురం రూరల్,జులై29ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంత రూరల్ మండలంలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు ఆగస్టు 1వ తేది మరియు 2వ తేది రెండు రోజులు మాత్రమే పెన్షన్ల పంపిణీఅధికారులు ఉదయం 6 గంటలకే ఇంటీ వద్దకే వచ్చి ఇవ్వడం జరుగుతుందని ఫింఛన్‌దారులు ఎవరు సచివాలయం వద్దకు రాకుడదని ఎంపిడిఓ వై.పుల్లయ్య ఫింఛన్‌దారులకు తెలియజేశారు. ఈ పెన్షన్ల పంపిణీ కేవలం రెండు రోజులు మాత్రమే జరుగుతుందని ఎటువంటీ పొడిగింపు ఉండదని ఈ రెండు రోజులు ఫింఛన్‌దారులు అందరు ఇంటీ వద్ద తప్పకుండ ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యశిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

### - టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ సతీమణి ఆర్.ఆర్.ఈశ్వరి

పామిడి, జులై 29 ప్రభాతవార్త

ప్రభుత్వం కల్పిస్తున్న సధుపాయాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యశిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ సతీమణి ఆర్.ఆర్.ఈశ్వరి విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'శిక్షా సప్తాహ్' కార్య క్రమంలో బాగంగా సోమవారం టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ సతీమణి ఆర్.ఆర్.ఈశ్వరి తీపి ఆహారాన్ని చేయించి విద్యార్థులకు ఆమెనే స్వయంగా వడ్డించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సధుపాయాలపై ప్రత్యేక దృష్టిని కే ంద్రీకరించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తుందని ఈక్రమంలో తల్లికి వందనం పథకం కింది ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు ఏవైనప్పటికీ ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఈ పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించిన మంత్రి నారా లోకేష్ విదివిధానాలను రూపొందిస్తుండటం ద్వార విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపినట్లైంద న్నారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్య మని తెలిపారు. పాఠశాలల్లో 'శిక్షా సప్తా హ్' కింద స్థానిక వనరులతో బోధన సామాగ్రి ప్రదర్శన, పునాది అబ్యాసన, సంఖ్యాశాస్త్రం, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడా పోటీలు, సాంకేతిక నైపుణ్యాల, సామాజిక బాగస్వామ్య దినోత్స వం, పర్యా వరణ పరిరక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించటం శుభపరిణామం అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆహారాన్ని వడ్డిస్తున్న ఆర్.ఆర్.ఈశ్వరి.

## అభివృద్దే మా లక్ష్యం

### - గుంతకల్లు ఎమెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

### - గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలతో అన్నదానంకు ఆర.ఆర్.రమేష్ 30 వేల ఆర్థిక సహాయం

పామిడి, జులై 29 ప్రభాతవార్త

అభివృద్దే మా లక్ష్యం అని గుంతకల్లు ఎమెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిదిలోని 5,6వ వార్డులో నిర్వహించిన చిన్న పీర్లపండుగను పురస్కరించుకుని చేపట్టిన అన్నదానం కోసం సోమవారం గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు ఆర్.ఆర్.రమేష్ రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ మాట్లాడుతూ సామాజికసేవే లక్ష్యంగా నిరుపేద అభ్యున్నతికి పాటుపడుతామంటూ దేవాలయయాల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తామని తెలిపారు. మనిషిని మనిషిగా గుర్తించి ఆపదలో ఆదుకున్నప్పుడే నిజమైన సేవకుడిగా గుర్తింపును పొందుతామని తెలియజేస్తూ సంపాదించిన దానిలో కొంత నిరుపేదలను ఆదుకోవటానికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వినియోగించిన పుడే మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుందని తద్వా ర దేవుని కృప మనపై ఉంటుందన్నారు. అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పదని అంటు వంటి అన్నదానంకు ఆర్.ఆర్. రమేష్ ద్వార ఆర్థిక సహాయా న్ని అందించిన గుమ్మనూరు ఈశ్వర్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఆర్.ఆర్.రమేష్ కలిసి కాలనీలో పర్యటిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

## టమోటా బాక్సులు,మోటారు బైండింగ్ వైరులు కోనుగోలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి - రైతులు,టమోటా మండిలా యజమానులు

అనంతపురం రూరల్,జులై29ప్రభాతవార్త:

టమోటా మండిలోని బాక్సులతో పాటు,జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రైతుల మోటారు బైండింగ్ వైరు లు,పైపులను కోనుగోలు చేసిన బళ్లారి బైపాసు రోడ్డులో గల సలీం ట్రేడ్స్ గుజారీ ఫ్యాక్టరీ యజమానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని చోరికి గురైన రైతులు, టమోటా మండిలా యజమానులు పోలీసులను కోరారు. సోమవారం రైతుల మోటారు బైండింగ్ వైరులు,పైపులను కోనుగోలు చేసి ఉంచిన బళ్లారి బైపాసు రోడ్డులో గల సలీం ట్రేడ్స్ గుజారీ ఫ్యాక్టరీ రైతులు,టమోటా మండిలా యజమానులు సందర్శించి చోరికి గురైన వాటీని పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు,టమోట మండిలా యజమానులు మాట్లాడుతూ అనంత రూరల్ మండలం కక్కలపల్లి రూరల్‌లో గల టమోటా మండిలోని బాక్సులను కొంత మంది దొంగలు దొగింలించి వాటీని బళ్లారి బైపాసు రోడ్డులో గల సలీం ట్రేడ్స్ గుజారీ ఫ్యాక్టరీలో అమ్ముతుండం జరు గుతుందని ఈ గుజారీ ఫ్యాక్టరీ యజమానే దొంగలను ప్రోత్సహించి దొంగతనాలు చేయిస్తు వారు దొగలించిన టమోటా బాక్సులు,రైతుల మోటారు వైర్లు,పైపులు కోనుగోలు చేసి ఆ వస్తుపులు అన్ని పిండి చేసి సోమ్ము చేసుకోవడం జరుగు తుందని రెండు గుజారీ ఫ్యాక్టరీలో దాదాపుగా దొంగలించిన టమోటా బాక్సులు పిండి చేసిన కాకుండా చేయనవి వేలాల్లో ఉన్నాయని కావున సలీం ట్రేడ్స్ యజమాని వెంటనే రైతులకు,లమోటా మండిలా యజమానులకు దొంగలించిన సోమ్ము అంత తిరిగి ఇప్పించి ఆ ఫ్యాక్టరీలను సీజ్ చేసి సలీం ట్రేడ్స్ యజమానిపై కేసు నమోదు చేయాలని రైతులు,టమోటా మండిలా యజమానులు పోలీసులకు పిర్యాధు చేయడంతో తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని రైతులకు,టమోటా మండిలా యజమానులకు తెలిపారు.



టమోటా బాక్సులు,మోటారు బైండింగ్ వైరులు కోనుగోలు చేసి పిండిగా మార్చిన దృశ్యం

## కురుకుంట కామారుపల్లి సమీపంలో జూనియర్ కాలేజీ,హై స్కూల్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

### - యల్‌ఆర్‌పియఫ్ అధ్యక్షులు,మూడు గ్రామాల సర్పంచులు.

అనంతపురం రూరల్,జులై29ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కురుకుంట,కామారుపల్లి,చిన్నంపల్లి సమీపంలో జూనియర్ కాలేజీ,హై స్కూల్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని యల్‌ఆర్‌పియఫ్ అధ్యక్షులు రవి,ఉపాధ్యక్షులు సత్యనారాయణ,మూడు గ్రామాల సర్పంచులు మూలి లక్ష్మికళ లోకనాథ్‌రెడ్డి,శివశంకర్,లక్ష్మిదేవి జిల్లా కలెక్టర్‌కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా యల్‌ఆర్‌పియఫ్ అధ్యక్షులు రవి మాట్లాడుతూ కామారు పల్లి, చిన్నంపల్లి,కురుకుంట గ్రామాల్లోని విద్యార్థులు నగరానికి చదువుకో వడానికి వెళ్తూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనడం జరుగుతుందని అంతే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు కూలి పనులకు పోతుండంతో విద్యార్థులకు సరైన భద్రత లేకపోవడంతో పాటు వారి ఖర్చులు భారంగా ఉండడంతో కొంత మం ది తల్లిదండ్రులు పిల్లను చదువులు మానిపించడం జరుగుతుందన్నారు. దానివలన పిల్లలు చెడు వ్యాసనాలకు బానిసలు అవుతున్నారని కావున మా మూడు గ్రామాల విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడడం కోసం మా వినతి పత్రంను పరిశీలించి వెంటనే కురుకుంట కామారుపల్లి సమీపంలో జూనియర్ కాలేజీ,హై స్కూల్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరమన్నారు

## పదోన్నతులకు ఉద్యోగులు అడ్డంకులు

### - జడ్పిలో అంతా అధికారులదే పాలన



ఉద్యోగులకు పదోన్నతులు జడ్పి చైర్మన్ జారీ చేసిన ఉత్తర్వులు కాపీ



జడ్పి కార్యాలయం (ఫోటో)

అనంతపురం సిటీ, జులై 29 ప్రభాతవార్త

జిల్లా పరిషత్‌లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు సూపరింటెండెంట్లుగా పదోన్నతులను కల్పిస్తూ జడ్పి చైర్మన్ అనుమతులు ఇచ్చినా ఉత్తర్వుల జారీకి అధికారులు పొర్రీలు వేస్తుండటం విమర్శలకు దారితీస్తోంది. సీనియర్ అసిస్టెంట్లుగా పెద్దవడుగూరులో పని చేస్తున్న శేషారెడ్డికి శెట్టూరు ఎంపిపి కార్యాలయ సూపరింటెండెంట్‌గా, గుత్తి ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న భానురేఖకు పెనుకొండ ఎంపిపి కార్యాలయం సూపరింటెండెంట్‌గా నియమించడానికి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఈ నెల 8న అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే వీటిపై డిప్యూటీ సీఈఓ పేరు చెబుతూ పదోన్నతి ఉత్తర్వులు అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జడ్పి చైర్మన్ స్వయంగా ఇచ్చిన అనుమతులపై పుర్రీలు వేస్తుండటం పదోన్నతుల ప్రక్రియకు జాప్యం ఏర్పడుతోంది. వాస్తవానికి జడ్పి చైర్మన్ సిఇఓ మధ్య ఉత్తర్వుల విషయంలో ఏవైనా అనుమానాలు ఉంటే డిప్యూటీ సీఈఓ స్వయంగా వెళ్లి ఆయా అనుమానాలను నివృత్తి చేయాల్సి ఉంటుంది. అందుకు భిన్నంగా డిప్యూటీ సీఈఓ కేవలం పేపర్‌పై రిమార్క్ పంపుతూ జడ్పి చైర్మన్ ఆదేశాలకు తిలోదకాలు ఇస్తున్నారన్న విమర్శలు సిబ్బంది నుంచి వ్యక్తం అవుతున్నాయి. చైర్మన్ కలవకుండా కార్యాలయ సిబ్బంది ద్వారా ప్రత్యుత్తరాలు డిప్యూటీ సీఈఓ పంపించడం ఎంత వరకు సమంజసం అన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా జడ్పి చైర్మన్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలన్న సదుద్దేశ్యంతో చేసిన ఉత్తర్వులను కూడా సిబ్బంది అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుండటం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## బాల్యం చదువు కోసం వివాహంకోసం కాదు

అనంతపురం న్యూటౌన్,

జులై 29 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఐసిడిఎస్ పిడి డాక్టర్ బి.ఎ.శ్రీదేవి ఆధ్వర్యంలో బాల్య వివాహాల వలన అనర్థాలు అను పోస్టర్ విడుదలచేయడం జరిగింది. బాల్య వివాహాల కలిగే అనర్థాలు పై గార్లదిన్నె మండలం కల్లూరు జిఎంఎస్‌కె రాజియ బేగం అవగాహన కల్పించడంలో మంచి ప్రతిభ కనబర్చిన విషయం తెలుసుకొని కలెక్టర్ రజియా బేగంను సత్కారం చేయడం జరిగింది. పోస్టర్ విడుదల కార్యక్రమంలో కలెక్టర్ డిఆర్ఓ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మంజునాథ్, చైల్డ్ లైన్ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ కృష్ణమాచారి, ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, అవుట్ రిచ్ వర్కర్ కమలాక్షి, చైల్డ్ లైన్ సిబ్బంది సురేష్, ఇర్ఫాన్ పాల్గొనడం జరిగింది.




విడుదల చేసిన పోస్టర్ ఇమేజ్

## రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయాలి - ఏఓలు,ఏఈఓలను ఆదేశించిన ఏడిఏ ఎం.రవి.

అనంతపురం రూరల్,

జులై 29 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు అన్ని త్వరగా పూర్తి చేయాలి అనంత సబ్ డివిజన్ సహా య వ్యవసాయ సచాలకులు ఎం. రవి డివిజన్ పరిధిలోని ఏఓలు, ఏఈఓలను ఆదేశించారు. సోమవారం సహాయ సంచాలకు కార్యాలయంలో అనంత సబ్ డివిజన్‌లో మండలలా ఏఓలు,ఏఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏడిఏ ఎం.రవి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మట్టీ నమూనాల సేకరణ లక్ష్యాలు, మరియు ప్రగతి,కౌలు రైతులకు సంబందించి గుర్తింపు కార్డు పంపిణీ లక్ష్యాలు,పొలం బడి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేసి వాటీకి సంబందించి నివేదికలు సిద్ధ ంగా ఉంచుకోవా లన్నారు.పై కార్యక్రమాలపై ఏవరైన నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలోఏఓల ఽశశికళ, సోమ శేఖర్, సుచరిత, శ్యాంసుం దర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,ఏఈఓలు మురళీకృష్ణ, సుజి త,అలేఖ్య, శిరీష,రంజిత, రాణి,శైలజా,స్రవంతి,అనురాధ తదితరులు పాల్గొన్నారు.



ఏఓలు,ఏఈఓలతో సమీక్ష నిర్వహిస్తున్న ఏడిఏ రవి.

## మాజీ మంత్రి పరిటాల సునీతతో సిపిఎం నేతలు బేటీ

### - ప్రజాశక్తి నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి

అనంతపురం, జులై 29 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రూరల్ మండల పరిధిలోని కక్కలపల్లి కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 17 ఏళ్ల కిందట ఏర్పాటైన ప్రజాశక్తి నగర్‌లో పలు సమస్యలు పరిష్కరిం చాలని సిపిఎం జిల్లానేతలు సోమవారం మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో సిపిఎం అగ్ర నేత దివంగత పుచ్చలపల్లిసుందరయ్య పేరుతో నిర్మించదలచిన కమ్యు నిటీ భవన నిర్మాణానికి సహకరించాలని సిపిఎం నేతలు ప్రత్యేకంగా ఎమ్మెల్యేను కోరారు. ప్రజా శక్తి నగర్‌లో అంగన్‌వాడీ సెంటర్ మధ్యలో ఆగిపో యిందని, ఆ సెంటర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని, కాలనీ ప్రజలకు ఇబ్బంది లేకుండా సేఫ్టీ వాళ్లునిర్మించాలని కోరారు. చౌకధాన్యపు డిపోను కాలనీలో ఏర్పాటు కాలనీలోనే ఏర్పాటు చేస్తే.. కక్కలపల్లికి వెళ్లకుండా కాలనీ వాసులకు సౌకర్యం కల్పించినట్లు అవుతుందని సిపిఎం నేతలు ప్రత్యేకంగాఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతని కలిసిన సిపిఎం నేతల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, అనంతపురం నగర కార్యదర్శి ఆర్‌వి. నాయుడు, ఇతర నాయకులు లక్ష్మినారాయణ, శ్రీను తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే పరిటాల సునీతని కలిసిన సిపిఎం జిల్లా నేతలు

## జిఓ నెంబర్ 117ను రద్దు చేయాలి - ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 29 ప్రభాతవార్త

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణని అనంపతురం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాం జినేయులు కలిసి జిఓ నెంబర్ 117 ను రద్దు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేయాలని, అలాగే ప్రతి ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కూడా ప్రవేశ పెట్టా లని, యాప్‌ల భారాన్ని తగ్గించి పూర్తిస్థాయిలో బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను పరిమితం చేయా లని, తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వర్తింప చేయాలని, ఐఆర్ వెంటనే అమలు చేసేటట్లు ప్రభుత్వంపై ఒత్తిడి తే వాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, అంతర్ రాష్ట్ర బదిలీలు చేపట్టాలని, కెజిబివిలలో పని చేస్తున్న సిబ్బందికి ఎంటిఎస్ వర్తింప చేసేట్లు కృషి చేయాలని వినతిపత్రం అందజేయడమైంది.

**CHANGE OF NAME**

I, GANAPA HEMA (old name) W/o GANAPA YERRI SWAMY residing FLAT NO 001, SATYA KRISHNA RESIDENCY, GULZARPET, ANANTAPUR, A.P. Changing my name from **GANAPA HEMA** (old name) to **GANAPA BHAVANI** (new name). Hence forth, I am being **GANAPA BHAVANI** for all transactions.

**CHANGE OF NAME**

I, KDADALA ADI NARAYANA REDDY (old name) S/o KADALA NARAYANASWAMI # 28-5-298 MIG 182, Housing Board Colony, Opp Pavan Gas Agency Anantapur Changing my name from **KDADALA ADI NARAYANA REDDY** (old name) to **KADALA ADI NARAYANA REDDY** (new name). Hence forth, I am being **KADALA ADI NARAYANA REDDY** for all transactions.

